పెళ్ళయిన తర్వాత భార్యాభర్తలు వొక్కటి. పెళ్ళి కాకముందు ఇద్దరు. ఒక్కొక్కరుగా వున్నప్పటి అనుభవాలను ఇద్దరొక్కటైనప్పుడు అన్వయించుకోవచ్చా?

నళిని నవ్వుకుంది.

'ఇప్పుడాయనొస్తే....?' అనుకుంది. మళ్ళీ నవ్వుకుంది.

చంద్రుణ్ణి మింగుతోన్న రాహువులా, వ్రేలాడుతున్న ఆమె జుట్టు ముఖాన్ని మింగేసినట్టుగా వుంది. తెల్లని చీరలో ఆమె వానకు తడిసిన సన్నజాజిలా వుంది. ఇంకా ముఖాన బొట్టు పెట్టుకోలేదు

'బొట్టు లేకుండా వుంటే నీ ముఖం ఎలా వుంటుంది నళినీ?'

'ఛీ! అవేం మాటలండీ' అని అతన్ని వారించేదామె. అది గుర్తొచ్చింది, అద్దంలో తన ముఖం చూసుకుంటుంటే.

పేదవాడి దీపం వెలిగింది.

నళిని వీధి గుమ్మానికి తాళం వేయించింది.

* * *

# ఉత్తరం

శ్రీనివాసగాంధి అల్లూరి



"ఆయనకీ సంగతి తెలీదు. అసలిలా జరుగుతుందని అనుకోరు. ఏమనుకుంటారో పాపం! బ్లేడుతో చేతిగోళ్ళను కట్ చేస్తోంది నళిని.

పెళ్ళి ముహూర్తం రోజు గుర్తొచ్చింది. అక్కడకూ తను చెప్పింది, వెళ్ళొద్దూ, తర్వాత వెళ్ళొచ్చునని— వింటేగా! కుదరదట. ఏమిటో మరి! ఈ వేళే వస్తారు. ఎలా? రాగానే తనను దగ్గరకు తీసుకుని.... ఆపైన ఆమెకు సిగ్గేసి క్రింది పెదవిని నొక్కుతూ నవ్వును ఆపుకుంటూ నవ్వుకుంది. చిటికెన వ్రేలు చివర్న బ్లేడు తగిలింది. రక్తం!

రక్తం కరిగి ప్రవహిస్తున్నట్లుంది ఆకాశం పశ్చిమదిశ వైపున!

నళిని బుగ్గలు ఎర్రబడ్డాయి. బ్లేడును కిటికీలోంచి యింట్లోకి విసిరేసింది. వ్రేలిని నోట్లో పెట్టుకుంది "ఆయనుంటే...." ఆమె కళ్ళల్లో సన్న వెలుతురు మెరుపు చిగిర్చి విరిసింది.

ఆయనొస్తారు. ఎలా? ఆమె గుండె వేగంగా కొట్టుకోడం మొదలైంది. సన్నజాజి సాయంత్రానికి వీడ్కోలు చెప్పి రాత్రి కౌగిలికి పోతోంది. నళినిలో అసూయరేగి— మనసు అనుభవాన్ని గుర్తు చేసుకుని— కవ్వించింది నళిని ఆలోచిస్తుండగానే. సూర్యుడు కళ్ళు మూసుకున్నాడు.

క్యాంపునుంచి వస్తూనే యింటికి తాళం వేసి వుండటం చూసి విస్తుపోయాడు రాజు.

'నళిని ఎక్కడకెళ్ళుంటుంది? సినిమాకెళ్ళిందా? టైం చూసుకున్నాడు. ఏడు దాటుతోంది. 'సినిమాకు వంటరిగా వెళ్ళదే. ఎవరితో వెళ్ళుంటుంది? ఛ! నళిని అలా వెళ్ళదు. మరి ఏది? ఛ! ఏం మనిషి — వస్తానని తెలుసుగా! వెళ్తే ఇద్దరం కల్సి వెళ్ళే వీలుగా—'

విసుగు, చికాకు అతన్ని కుదిపేశాయి.

అలవాటు ప్రకారం తాళంచెవికై రహస్య సంకేతస్థలాన్ని వెదికి తీసి— తాళం తీసి, తలుపుతీసి, లోపల కెళ్ళాడు.

ఇంట్లో జీరో వోల్టు బల్బు పక్కతిం

మన్నికకు ప్రసిద్ధిచెందినవి.
అశోకాపెన్స్
& బాల్ పెన్సు
REGD. No. 143646
అశోకా పాళీలు
లాంగ్ లైఫ్ పాయింట్లతో
తయారుచేయబడుచున్నవి.
అశోకాపెన్ వర్క్స్, తెనాలి. (ఆంధ్ర)

ఉచితము! ఉచితము!
తెల్లమచ్చలు
అన్ని రకాల మచ్చలను, వరుస రంగును మా ప్రఖ్యాత మందు అయిదు రోజులలో మాన్పును. త్వరలోనే చర్మము మామూలు రంగు పొందును. ప్రచార నిమిత్తము ఒక సీసా మందు ఉచితంగా పంపబడును. వెంటనే వ్రాయండి. వివరాలకు
Bharat Ayurvedashram
P.O. Katri Sarai (Gaya)

సర్పా [నైట్ పిల్స్]
(మదన కామేశ్వరి గులిగా)



బలక్షీణత, ఒళ్ళు బలక్షీణత, నిద్ర లేక బాధపడే వారు, చిన్నతనములో తెలియక చేసిన తప్పువల్ల మానసికంగా బాధపడేవారు, జీవిత సుఖం లేనివారు, పిల్లలు లేనివారు. ఇంక అన్ని బలహీనతలు, మన సిద్ధ వైద్యముతో నయమవుతుంది. వెంటనే మా సిద్ధ సంజీవి అయిన "సర్పా" వాడండి.
30 మాత్రలు 25-00. 60 మాత్రలు 40-00 వి.పి.పి. ఛార్జీ 5-00. మందు కావలసినవారు ముందు డబ్బు పంపించి మందు పుచ్చుకోవలయును. 30 మాత్రలకు తక్కువ పంపము.
Karthikeya
Vaidyasalai,
PALNI P.O. Pin 62460 1.
Phone 606.

చింది. లైటు వేదామనుకుని. మళ్ళీ వద్దనుకుని. - నీరసం - బద్ధకాలకు దాసోహం అంటూ మంచం మీద వాలి.... పెరటివేపు చూశాడు.

తలుపులు బార్లా తీసున్నాయి.

కంగారు - ఏమీ తెలియక - కంగారు పడ్డాడు.

ఇంట్లో వస్తువులన్నీ సరిజూసుకున్నాడు అరనిముషంలో!

'హమ్మయ్య .... దొంగకాదు!.... అయితే ఇదేమిటి?.... ఇలా తలుపులుతీసి తాళంవేసి.... 'ఎంత అలక్ష్యం' అనుకున్నాడు.

అయినా దొంగతనం జరగనున్నదా? మూలనున్న ఓ కర్రనుతీసి. అడుగులో అడుగు వేసుకుంటూ పెరట్లోకి నడిచాడు.

వెన్నెలను పెరట్లో జామి చెట్టు సగం. మింగేస్తోంది. చుట్టూ కలియజూశాడు.

నేలమీద నల్లని రంగులు ఒలకపోసినట్లుంది.

గాజులు చప్పుడు చేశాయి.

ఉలిక్కిపడ్డాడు రాజు. అరుగుమీద గోడవారగా....ఏమిటది .... లైటు వేశాడు. ఆమె కదిలింది. నళిని నవ్వింది చిన్నగా.

చిరుచాప!

చెంబు, గ్లాసు!

వాటి క్రింద బాదం ఆకుల దొంతర!

ఓ పాత వీక్లీ-రాజు అలాగే చూస్తూ వుండిపోయాడు.

నళిని లేచి కూర్చొన్నది. జామిచెట్ల మీద నుంచి వస్తున్న గాలి. సన్నజాజుల్ని పలకరిస్తోంది సన్నజాజులు సిగ్గుతో తలలు వంచుకున్నాయి. పెరట్లో - లైటుకాంతి నీరసంగా - నళినిలా - రాజులా!

నళిని నవ్వింది మళ్ళీ!

అతను నవ్వలేదు. ఆలోచన! ఆమెను చూస్తూ ఆలోచన!

"నళిని నవ్వులో నీరసం! అందులో అందం! అందంలో చక్కని ఆకర్షణ! అందులో తీయని మైకం. హాయి. ఆహాయి మరువలేనిది! వెన్నెలనీడ సహజత్వాన్ని. కరెంటులైటు కలుషితం చేస్తోంది.

"ఎప్పుడు" అతని ప్రశ్న.

"సాయంత్రం" జవాబు-సిగ్గుపడింది.

"ఆకలిగా వుందేమో పాపం! ఎలా. హోటల్ భోజనమే మరి! ఎన్నోసార్లు వంట నేర్చుకోవాలని చేతులు కాలటం. ఉల్లి మహిమకు. పొగకు. కళ్ళనీళ్ళు- అయినా నెలనెలా విఫలయత్నాలు- అపక్వ వంటకాలు!" అనుకుంది

"ఇంట్లో వంట లేదు. బయట టిఫిన్ తినొస్తారా?"

కార్టూన్ కవిత



## అద్వైతం

వైన్‌కు ముందువాణ్ని
మందు మైకంవాణ్ని. నమ్మకు-
ఇంకెంతా నికేసంటాడు వాడు -
ఇంకెప్పుడూ తాగనంటాడు వీడు-
కొంచెం కొంచెం కడాలో
వాడూ వీడూ ఒకటే—

—నీలాప్రియ

"నేనెప్పుడైనా బయట టిఫిన్ తిన్నానా?" చిరుకోపం.

ఆమె ముచ్చటగా నవ్వింది అతని ముఖాన్ని చూసి

"ఏం చేద్దాం" నవ్వాపుకుంటూ అంది.

మాట్లాడలేదు. కోపమేమో అనుకుంది. అతని కోపాన్ని చేతికర్ర నేలమీదపడి శబ్దంచేస్తూ ప్రకటించింది.

* * *

నళిని నిద్రలేచేసరికి. రాజు వంటింట్లో గిన్నెల్ని తన్నుతున్నాడు. కనపడని శాలీలను గురించి అరుస్తూ అడుగుతూ పసుగుతో వంటచేస్తూ. నళినిని మధ్య మధ్య పిలుస్తూ. కోపాన్ని వంట మీద చూపిస్తున్నాడు.

రాజు ముఖానికి మసి- ఆఫీసుకు వెలవు.

చేతులకు బొబ్బలు- పడగ్గదికి గొళ్ళెం-

నళిని విసళ్ళో అన్నానికి బదులు బియ్యం. జావ!

కూరకు బదులు పచ్చిపులుసు! - ఆహా మూర్తోజాలు గడిచాయి.

ఆ రోజు నాలుగో రోజు. నళిని — ఇంట్లోకి వచ్చింది. రాజు కోసం చూసింది.

అతను కౌగలించుకుని.... తలంటిన తల్లోని జుట్టు ఎగురుతుంటే దాన్ని సవరించుతూ- పెదవితో పెదవిని కలిపి - కదిపి .... అనుకుంది.

కాని....

భర్త లేడు. పడగ్గది గొళ్ళెం తీయలేదు. అప్పటికే బయటకెళ్ళిపోయాడు రాజు.

ఎక్కాల్సిన రైలు తప్పినట్టు. చిన్న పిల్లాడి చేతిలోని తాయిలాన్ని కాకి తన్నుకు పోయినట్టు. మొదటిరోజు సినిమాకు టిక్కెట్టు అందనట్లు. తల్లో గులాబీ నీళ్ళు తోడుతుండగా బావిలో పడ్డట్టు—

నళిని మనసు చివుక్కుమంది.

నిరాశ నిముషం సేపు ఆమెను కలవరపరిచింది.

శుచిగా వంటను మొదలు పెట్టింది.

మొన్నటిదానికి బదులన్నమాట- కూరేం చెయ్యాలి? ఆయనకు బంగాళాదుంప కుర్మా- పెరుగుతో- ఇష్టం. దుంపలు పొయ్యి మీద వేసింది. జుట్టు ముడి వూడింది- తల చిక్కుగా వుంది.

"అబ్బ చిక్కు- అలా వేళ్ళతో లాగుతారే."

"తల దువ్వడామని" భర్త చిలిపితనానికి నవ్వొచ్చింది.

దువ్వెననిండా మట్టి- పిన్నీసు- చెవులో ఏదో కదుల్తోంది పిన్నీసు తూసి చెవిలో పెట్టుకుని, కళ్ళు మూసుకుంది నళిని.

కళ్ళు మూసుకుని ఆలోచిస్తున్న రాజు - ప్యూన్ పిలుపుకు ఈ లోకానికి వచ్చాడు. కాఫీ చెప్పాడు.

రాజు తొమ్మిది గంటలకే ఆఫీసుకు వచ్చాడు.

అంతులేని ఆలోచన్లు- ఆఫీసు ఫైళ్ళలా- ఫైళ్ళను అవతలకు నెట్టాడు-కాని....! సిగరెట్ .... వెలిగించి. - లేచి బయటకు నడిచాడు. ఆఫీసరు రాలేదు. రాడేమో! పెళ్ళాం యింట్లో లేదేమో! వంట చెయ్యాలేమో!.... ఆఫీసర్లు వంట చెయ్యరు. వంటమనిషి వుంటుంది. మనిషి - వంట మనిషి. పనిమనిషి—పాకీ మనిషి—మగ మనిషి—ఆడ మనిషి—వింత మనిషి........ ఇంకా.

ఆడమనిషి—వింతమనిషి — వింత ఆడ మనిషి.

పొగ—వింత పొగ— ఆలోచన్లు—వింత ఆలోచన్లు.

రెండూ పోటీపడు తున్నాయి.

"నళిని- నా నళిని కాదా?.... కాదేమో!.. కాదుగ కాదు! కాదు మరి.

ఎంతపని చేసింది! నమ్మకం యెదురు

ప్రపంచం
సచిత్ర మాస పత్రిక
1/8 డెమ్మీ సైజు • వెల: రూ. 2.50
★ మంచి కథలు
★ మంచి నవలికలు
★ ఆంధ్రుల అభిమాన రచయిత్రి
యద్దనపూడి సులోచనారాణి -
సీరియల్
ప్రపంచం
సచిత్ర మాస పత్రిక
కొనండి! చదవండి!
మార్చి 1981 సంచికలో..
★ యండమూరి వీరేంద్రనాథ్ క్విజ్.
మీ భర్తకి మీరెంత దూరంలో వున్నారు?
★ లల్లాదేవి నవలిక - అగ్నిశిఖ
మీ అభిమాన తార
ఆఫ్‌సెట్ ముఖచిత్రంతో..
మార్చి 1981 సంచిక ఫిబ్రవరి 1 వతేదీకే
విడుదల!
ప్రపంచం
సచిత్ర మాస పత్రిక
3237, రాష్ట్రపతి రోడ్, సికిందరాబాద్-500003
Marketed by
Margadarsi Marketing
PRIVATE LIMITED
Eenadu Compound,
Somajiguda.
Hyderabad-500 004.

# బాధా సందర్భం

విశ్రాంతి లేత ఎరుపు పరాగాల గాలిలో ఆకుల్ని
రాలుస్తూ కళ్ళ చివర్ల కాసారాల్లో వయొలిన్ రాగాల్ని
వంచుతున్నప్పుడు.
అల్ట్రా వయొలెట్ నీరెండ దూరాకాలం జ్ఞాపకాల
విద్యుత్ కంబళీల్ని మోకాళ్ళమీద
పరుస్తున్నప్పుడు.
కలల పువ్వుల్ని రెక్కలు రెక్కలుగా విరుచుకుని
గాజు సంతృప్తి కూజా నీళ్ళల్లో ఒకటీ ఒకటి జారుస్తూ.
స్నేహ రాజ్యాల సామ్రాట్‌గా తలమీది ఊదా ఊలు కిరీటాన్ని
పైకెత్తి. వ్యాపిస్తున్న బట్టతలని
చక్కెరలాంటి విషాదపు వేళ్ళ చివర్లతో
నిమురుకుంటూ వుంటూన్న
వేళ.

హఠాత్తుగా ఈ భయం.
సీజర్ చరిత్ర రకాన్ని పుటలు పుటలుగా నువ్వేనా
నువ్వానా అంటూ పారిస్తుంది నా గుండెల గుప్త
గుహల చీకటిలో.
డెబ్బయి ఎండిన నిండిన ఆకులు తలమీద ముడుచుకున్న
పేరలెజ్డ్ తల్లి అర్ధ నిమీలిత కన్నీటి బాధల చారికల్ని
తుడుస్తూ.
నుదుటి మీద నా ఈ
జూడాస్ ముద్దు.
ద్రోహపు పెదవుల నిర్లిప్తపు విషాదంతో.

—త్రిపుర

(సైమల్ కి అంకితం)

తిరిగింది. మరి...కళ్ళముందు కనబడే సాక్ష్యాలు కాదనగలడా? లేదు." కాఫీ తాగాడు మరో సిగరెట్!

"ఆడదాని హృదయం తెలుసుకోడమే ప్రపంచంలో మగవాడికి తెలీనిది." వాసు మాటలు గుర్తుకొచ్చాయి.

వాసును చూచి చాన్నాళ్ళయింది. పెళ్ళికి రమ్మని రాశాడట. అది యింటికి వెళ్ళింది. తనకిక్కడ ఉద్యోగమైంది. వాసు పెళ్ళటరా అని నాన్న వ్రాశారు- అప్పటికే ఆలస్యమైంది.

వాసుకు సారీ చెబుతూ ఉత్తరం కూడా వేశాడు రాజు

వాసు మనుషుల్ని చదవగల దిట్ట.

నిద్రలేని కళ్ళు- ఎర్రమబ్బుల్లా- రెప్పలు వేస్తే భగ్గుమన్నాయి.

ఆకాశంలో మబ్బులు- ఎర్రగా, ఆఫీసరు ముఖంలా. ఆఫీసరుచే తిట్లు తిన్న గుమాస్తాలా. రాజు ముఖంలా సీరియస్‌గా వున్నాయి. రాజు ఆలోచన్లకు ఆఫీసు వర్కు ఎదురు తిరిగింది.

రాజు సెలవుచీటీ ఆఫీసరు టేబుల్‌మీద పడవేసి- స్టేషన్ వేపు నడిచాడు. మనసులో ఆవేదన. చుట్టూ ఆలోచన- ఆగాగి ఉద్వేగం!

* * *

నళిని గడియారంవేపు మళ్ళీ చూసింది. లేచి, చేతులు టేబుల్‌మీద పెట్టి "ఇంకా రాలేదు. అంత అర్జంటు పనైతే... చెప్తారే...." అనుకుంది. భోజనం.... ఆకలవుతోంది. ఆయనలేరు. ఆయనలేందే ఎలా తనొక్కతే భోంచేస్తుందీ? కారియర్ కోసం జవానుగాడన్నా రాలేదు. ఎంత కోపమైతే మాత్రం యింత యిదా? అయినా భోజనం ఏం చేసేది.?

తలంటిన కురులుగాలికి నర్తిస్తున్నాయి. ఎంత మందంగా వుంది. ఆరోజు సగానికి పైగా అయిపోతోంది. ఆకలేసినా భోం చెయ్యాలనిపించలేదు. పాత వీక్లీలో సగం చదివిన కథను చదవసాగింది.

* *

రైలింజన్ అగ్నిగోళంలా మండిపోతోంది. ఆ వేడి రైలు భారాన్ని లెక్క చేయకుండా లాక్కుపోతోంది. మథనంతో నిండిన రాజు మస్తిష్కం రైలింజనులా ఉడికిపోతోంది. ఆలోచనలతో నిండిన అతని మెదడు రైలుతోపాటు పోతోంది.

రైలులోంచి బయటకు చూస్తున్న రాజుకు కళ్ళు తిరిగినటయింది. తనకు కనుపించేవన్నీ తనను వదలి వెనక్కు పోతున్నాయి.

'ఏమిటిది.... పాపిట లేకుండా తల దువ్వుకున్నారు' అని తలదువ్వే నళిని!

మీకీ షర్ట్ మాచ్ అవలేదని, మరొకటి అందించే నళిని!

నల్లని కురులతో, నవ్వు సొంతం చేసుకునే ముఖంతో వుండే నళిని! నా నళిని నాదనుకున్న నళిని.... నాదికాదా?

నమ్మలేకపోయాడు రాజు.

రైలు భయంకరంగా కూసింది- రాజు నమ్మకంలా.

* * *

ఉలిక్కిపడింది నళిని. వెనక్కు చూసుకుంది. ఆఫీసు జవాను! ఆయన పంపించుంటారు అనుకుని లేచింది.

* * *

రైలు పట్టాలుమారి, మరో దారిపట్టింది కూత వేసింది.

వేగం తగసాగింది.

సందిగ్ధావస్థలో పడ్డ రైలు స్టేషన్‌కు దూరంగా ఆగిపోయింది.

ప్రపంచానికి వెలుగును ప్రసాదించే సూర్యుణ్ణి - నల్లమబ్బులు అకారణంగా మూసేశాయి. గాలి కదలటం లేదు. నళిని నైలెక్స్ చీరతో ఉబ్బంది పడుతోంది. ముఖంనిండా ముచ్చెమటలు.

"ఆఫీసుకు వెళ్ళకపోతే.... ఏమైనట్టు? అర్థంలేని కోపం ఆలోచన్ని అంతం చేస్తుంది. ఒక్కోరోజు ఇంతే - రోజంతా మౌనం. తర్వాత మామూలే... కోపం సరే.... ఎక్కడికెళ్ళినట్టు- సినిమా

ఏదైనా వుందా ?- ఏమో!" కారణం తెలీక నళిని ఆలోచనలకు అన్సరు రావటం లేదు.

ఆకాశంలో నల్లమబ్బులు - వాటికి తోడు చల్లగా గాలి!

* * *

సన్నగా చినుకు- చల్లగా! రాజు వేడిగా మాటలు లేనట్లుగా;

ఇంజన్ మీద పడుతున్న చినుకులు, ఆవిరై పోతున్నాయి. పెనంమీది చిటపటల్లా చిరుశబ్దాలు. చిటపట చినుకు-చిలుకు; ముసురు, లోపల,బయట! వేదడు వేడిగా- మేను చల్లగా; చూపు వాడిగా- మాట మూగగా, రోదన, వేదన-వినపడక కనపడక, వర్షం! వర్షంలోకి చేయిసాచి, చినుకుల తడితో నుదుటిమీద రాసుకుంటూ చిరాకుగా వుంది రాజుకు.

నళిని మనసులో.... ఇంత ఆలోచన వుందా? ఆమెలో జాణతనంకన్నా అమాయకత్వమే కనబడుతుంది మరి.

మనిషిలో వున్న మనసుకు రూపం వుండదు.

మనసులోని వూహలకు రూపం వుండదు.

అందుకే—

మనిషి వేరు—మనిషిలో మనసు వేరు, ఆ మనసులోని మాట వేరు!

పెదవిపై మాటవేరు—మనిషి చేత వేరు.

మరి మనిషిని ఎలా నమ్మాలి ? నమ్మాలంటే మనిషికన్నా మనసే తెలియాలి. అదెలా సాధ్యం ? మనసు కంటికి కనుపించదు. నిరాకారం. అందుకే నమ్మకం గుడ్డిది. గుడ్డిదైన నమ్మకం కనుపించని మనసును నమ్ముతుంది

"అంతేనా?" రాజులో ప్రశ్న పలకరించింది. సిగరెట్ తీసి వెలిగించి, గుండెల నిండా పీల్చి వదిలాడు

రైలు ఊపిరి పీల్చి కదిలింది, పొగ వదుల్తూ.

రాజు ఆలోచన్లు రైలుపొగలా,సిగరెట్ పొగలా లేవు. అవి నిరాకారాలు మనిషి మనసులా! రైలు స్టేషన్ను వదిలింది. స్టేషన్ని రైలు వదలకుండా, రైలును స్టేషను వదులుతుందా?... ఏమో! రాజు ఆలోచన నడవటంలేదు - పరుగుతీస్తోంది. స్టేషన్ కూ రైలుకూ మధ్యదూరం పెరుగుతోంది. రెలుకుస్టేషన్ దూరమైపోతోంది. రైలు దూరంగా ప...తోంది. రైలు ఒక్కసారి వెనక్కు తిరిగి స్టేషన్ వైపు చూడాలనుకుంది. వీలుపడలేదు. అది దాని స్వాధీనంలో లేదు. ఎవరో దాన్ని ముందుకే నడుపుతున్నారు. ఏదో శక్తి రాజును వెనక్కు తిరగనీలేదు.






ఇటీవలి విజయవాడ 'ఠాగూర్ మెమోరియల్ లైబ్రరీ'లో ఏర్పాటయిన జిల్లా స్థాయి కార్టూన్ల పోటీ బహుమతీ ప్రదానోత్సవ సభలో ప్రథమ బహుమతి గ్రహీత శ్రీ సర్పన్‌కి బహుమతి అందజేస్తున్న శ్రీ గీతా, (మధ్యలో) శ్రీ రాజన్, కె. విద్యా

రాజు కళ్ళు మూసుకున్నాడు.

* * *

కళ్ళు మూసుకుని వున్న నళినికి పెద్ద శబ్దంతో పురుములు వినిపించాయి.

కళ్ళు తెరిచి - కిటికీలోంచి బయటకు చూచింది. చినుకు- వర్షంగా మారి, మెరిసి మళ్ళీ వురిమింది.

"ఈ వర్షంలో ఎలా వస్తారు ?....!"

ఎదురుగా.......

రాజు !.... తడిసి - ఉంగరాల జుట్టు చెరిగి - చెదిరి - అందులోంచి చినుకుల తుంపరలు జారుతూ, ముఖంతడిగా, నీళ్ళు కారుతూ, షర్టు పొడిలేకుండా, జేబులోని కాగితాలు తడిసి, పెన్‌లోంచి ఇంకు చొక్కా జేబుకు నల్లగా పాకుతూ- తడిసిన-సిగరెట్లు పనికిరాని అగ్గిపెట్టె, వాచీ, నాని, వణుకుతూ—

రాజు! ఎదురుగా లేడు-

నళిని నవ్వింది- తడిసి వస్తే- రాజు ఎలా వుంటాడో.... అనుకుని నవ్వింది.

* * *

ఒక్క- కుదుపుతో రైలాగింది స్టేషన్. కళ్ళు తెరిచాడు రాజు. ఇంజన్లో నీళ్ళు పోస్తున్నారు. టీ తాగాలనిపించింది- లేచాడు. దిగాలనిలేదు. దిగటానికి వీలు లేదు. దిగాలి. దిగితేనే టీ. టీ అమ్మే రాలేదు అన్నీ అమ్ముతున్నారు అవసరం లేనివి- టీ తప్ప. సరిపెట్టుకుందామనుకుని వీలు కుదర్లేదు. కోరిక ఎదురు తిరిగింది. ఇంకా టీ కనపడలేదు- రైలు కదలలేదు. టీ రాదు- రైలు కదలదు. కదిలే కోరికను- జోకొట్టవచ్చు....?

* * *

చిలకలు శబ్దం చేస్తున్నాయి. పెరట్లో జామిచెట్టుమీద వాలాయి. రెండు చిలకలు కిచకిచమంటూ ఒకే జామికాయను కల్పి తింటున్నాయి.

నళిని చిలకల్ని చూసి శబ్దంవిని... జామికాయకు నోరూరి... ఇంకా—ఏవేవో తలపులు—వూహలు—ఆలోచనలు-వాటికి మనసులో ఆకారాల్ని వూహించుకుంటూ.... ఆ రోజు, తొలిరోజు నాసికాష్టాలను బంధించే ఘుమఘుమలు, అలవిమాలిన ఆనందపు మధురిమలు. గుండెలోని అనురాగ సరిగమలు-వెనుకనుంచి పేరంటాళ్ళ గుసగుసలు—వరుఎం పడుచుకోరికల రెపరెపలు—మిసిమికాంతుల మాంగల్యపు మిసమిసలు - నూతన వరుని తొందరలు - నునుసిగ్గు దొంతరలు - ఇంకా - ఇంకా ఆలోచనలు-తీరంలేని ఆశల అలలు - ఆ అలలో ద్రాక్ష గుత్తులు నోట్లో - నవ్వుల చాటున. సిగ్గులు పరచి - మరచి. మరచి- ఒకే గుత్తిని తింటూ చూసుకుంటూ చూడలేక, కళ్ళు మూసుకుంటూ.... సిగ్గుపడిందామె.

ఇపుడు కూడా సిగ్గుపడింది నళిని.

ఎదురుగా, రాజు ఫొటో, పెళ్ళి చూపులకు ఈ ఫొటోనే పంపారు. ఫొటోకన్నా విడిగా - ఆయన బావుంటారు - అనుకుంది.

* * *


రైలు మాత్రం గమ్యం చేరింది. ఆ రైలు మరల వెనక్కు తిరగవల్సివుంది.

రాజు దిగి పట్టణంలో కల్సిపోయాడు.

ఆఫీసుల్ని వదిలించుకుని గుమాస్తాలు యిళ్ళకు తమ శరీరాల్ని జేరవేసేవేళ!

వాసు రాజుని చూసి మురిసిపోయాడు- ఓ అరగంటసేపు ఇద్దరూ కాలేజీ కాకా రావుల విషయాల దగ్గిర్నుంచి కాకా హోటల్ టీ వరకూ మాట్లాడేసుకున్నారు.

వాతావరణంలో కొంత మార్పు



ది. 1-1-81న విజయవాడలో నిర్వహించిన జిల్లాస్థాయి కార్టూన్ల పోటీలో తృతీయ బహుమతి పొందిన కార్టూన్

వచ్చింది. ఆకాశంలో మబ్బులు ముసురుగున పడాయి. అక్కడ వర్షం ఎక్కువ పడలేదు- చిరుజల్లు! నేల మీంచి మట్టి వాసన వస్తోంది. వాసనను బంధించలేం. రాజు నుంచి ముసురు వాసనను పసిగట్టాడు వాసు.

ఏమిటి వీడిలావున్నాడు.... ఈ మధ్య యిలా అయిపోయాడా? పూర్వం హుషారుగా వుండేవాడు ప్రేమలేఖల రోజుల్లో యెంత యిదిగావుండేవాడు! వీడికేమైంది?

ఇద్దరూ క్లాస్‌మేట్స్. ఒకరి స్వభావాలొకరికి తెలుసు. మంచి స్నేహితులు.

ఇద్దరూ నడుస్తున్నారు వాసు యింటి వేపు.

* * *

అప్పటివరకూ వరండాలో యెదురు చూసి లోపలకు వెళ్ళింది నళిని.

"ఎంతో అవసరమైన పనుంటే తప్ప. చెప్పకుండా వెళ్ళరు. ఏదో అర్జంటు పని అయివుంటుంది"-లైటు వెలిగించి. రేడియో పలికింది. నిరసం. ఆకలి—విసుగు. పని లేనితనం—కాఫీకోరింది శరీరం. కాఫీ!.... ముఖం అంతా చెమట! నరాల్లో చలనం-ఉత్తేజం, ఆలోచన సాగింది. అద్దంముందు నిలబడి. పసుటచెంగుతో ముఖాన్ని ఒత్తుకుని.... మళ్ళీ తిలకం పెట్టుకుంది

అద్దం చూడముచ్చటగా వుంది.

* * *

అద్దంలాంటి ముఖంలో మనిషిని చదవటం వాసుకు బాగా తెలుసు. మబ్బు పట్టిన ఆకాశంలావున్న రాజు ముఖంలో నలిగిన మనోచ్ఛాయలు కనుపించాయి.

"ఏమిట్రా అలా వున్నావ్?" ఆప్యాయత చిరుజల్లులా కురిసింది.

"ఏంలేదు" సమాధానం నసిగింది.

"లేకపోడమేమిటి? నీ ముఖంచూస్తే తెలీడంలా. చెప్పు. నాతో చెప్పటానికేం" ఆరవ చోటుచేసుకుంది.

"చెప్తారా. నీతో చెప్పట్టానికే!" ఇద్దరూ ఇలు చేరారు.

ఇల్లంతా కలియజూసి 'చిన్న సైజు స్వర్గం' అనుకున్నాడు రాజు. జీవితంలోను. ఉద్యోగంలోను మెట్లు ఎక్కుతున్న వాసును చూస్తూ నిలబడ్డాడు రాజు.

క్రింద మెట్టుమీద నిలబడ్డ రాజును మేడమీదకు పిలిచాడు వాసు మెట్లెక్కుతూ.

మేడమీదకు కాఫీలు. కాఫీలయ్యాక సిగరెట్లు- ఒకే పెట్టెలోనివి.

వాసు క్రిందకువెళ్తూ ఏవో మాగజైన్స్ రాజు ముందు పడేశాడు.

చూడబుద్ధి కాలేదు.

లేచి. నిలబడి సిగరెట్ వెలిగించి. చిరాకుగా పొగవదలి- పిట్టగోడ దగ్గరకు నడిచాడు. పట్టణం సింగారించుకుంటోంది.

* * *

సింగారించుకున్న నళిని పరుపుమీద నడుం వాల్చింది. పడక కుదర్లేదు. లేచింది. దుప్పటి దులిపింది. పరుపు గలీబు తీసి మార్చింది. దిండు గలీబు మార్చి సరిచేసింది. వదులుగా వున్న నవ్వారును బిగించబోయి - తక్కున ఆగింది జాగ్రత్తగా. ఎంతో ఓర్పుతో. మంచం కోడులో దాక్కున్న నల్లని పిన్నీసుతో తీసి చంపింది.

నల్లులంటే ఆయనకు భయం! ఒక్క నలి కనిపిస్తేచాలు. ఇక ఆ రాత్రి జాగరణే! మంచాన్ని పూడదీసి అలేవరకూ నిద్రపోరు.

గడియారం గంటలు కొడుతోంది. నళిని లెక్కపెట్టలేదు.

కిటికీలోంచి బయటకు చూసింది. ఆకాశంలో మబ్బుల చాటునుంచి చుక్కలు తొంగిచూస్తూ. ఎదురు చూస్తున్నాయి- చంద్రుడు రాలేదు.

* * *

మబ్బులులేని ఆకాశంలో చుక్కల్ని మరపింప జేస్తున్నాయి పట్టణంలో విద్యుద్దీపాలు. రాజు ముఖంలోంచి తొంగి చూస్తున్న బాధనుచూసి, రాజు ముఖంలోకి చూసి.

"చెప్పరా- రాజూ!" అన్నాడు వాసు.

చెప్పలేదు. చెప్పాలి. తప్పదు. మనసు ఒప్పుకోదు. పెదవి కదలదు బాధనాపలేదు. ఎలా? చెప్పుకుంటే తీరేది బాధ ఒక్కటే! చేయి వణికింది. వణికేచేతిని జేబులోకి పోనిచ్చి. రెండు నలిగిన ఉత్తరాలను తీశాడు రాజు. వాసుకు అందించాడు.

పట్టణం దేనికోసమో ఎదురు చూస్తోంది. 'నళినికూడా నాకోసం ఎదురు చూస్తుందా?.... లేక మరెవరికోసమో.... ఏమో!' సిగరెట్‌ను నేలపై విసిరి కాలితో నలిపాడు. వాసు ఉత్తరాన్ని తెరచాడు.

'నళినీ!

నువ్వు చెప్పినట్టు చెయ్యడానికి నాకేం అభ్యంతరంలేదు. కానీ మా యింట్లో నేనింకా చెప్పలేదు. మన పెళ్ళి తప్పక జరుగుతుంది....

ఉత్తరం చదివి నిట్టూర్చాడు వాసు.

రాజు ముఖంలోకి చూశాడు.

నళిని స్వభావానికి సిగ్గు. జరిగిందానికి


వెలువడినై చదవండి

మీ అభిమాన రచయిత భరత్ కుమార్ నూతన రచనలు

ప్రతీకారం రు. 15-00

(సుప్రసిద్ధ రచయిత్రి మేరీ కరేలీ నవల వెంజెట్టాకు తెలుగు అనువాదం)

డాక్టర్ నందిత రు. 12-50

ప్రతులకు:

దేశీ బుక్ డిస్ట్రిబ్యూటర్స్, గవర్నరుపేట, విజయవాడ-520002.

దేశీ బుక్ హౌస్, నారాయణగూడ, హైదరాబాద్-500 029.




దూదిలా మెత్తని ఇడ్లీలు. నోట్లో వేసుకుంటే కరిగిపోయే గారెలు చేయడం ఎలా?

సోనో విజన్,

ఏలూరు రోడ్డు, విజయవాడ-2.

రేపటి పద్ధతులు చూడండి! వంట ఇంటిపని సులభతరం చేసుకోండి.

Suvarna




1-1-81న విజయవాడలో నిర్వహించిన జిల్లాస్థాయి కార్టూన్ల పోటీలో ప్రథమ బహుమతి పొందిన కార్టూన్

బాధ. ఏదో చెయ్యాలి అనే ఆవేశం-అన్నీ ఆ ముఖంలో ఒందరసందరగా వున్నాయి అతని జుట్టులా।

ఆ సమస్యకు- చర్చకు వాళ్ళిద్దరూ, వాళ్ళ ఆలోచనకు, సిగరెట్టు, సిగరెట్లు నిప్పుతో హరించుకు పోతున్నాయి.

* * *

నళిని విసుగ్గా, కోపంగా, ఆకలిగా, నీరసంగా, అన్ ఈజినెస్ ఫీలవుతోంది. ఆయన రాలేదు తనకు చెప్పి వెళ్ళలేదు. ఉదయం నుంచీ భోజనం లేదు భోజనంతో పాటు టిఫిన్ చేసుకుని - తినకుండా మానేసింది. ఏమీ చెయ్యలేని పరిస్థితి. ఏమీ తెలీని స్థితి. రేడియోలో భానుమతి "సావిరహే...." అంటోంది. వినబడటంలేదు

రాతిరి కౌగిలిచేరిన సన్నజాజులు ముసిముసిగా నవ్వుతున్నాయి. వాటిని చూసి కోపం వచ్చింది. కాదు - అది అసూయేమో!

కాలం కదలదు. కావల్సినప్పుడు కాళ్ళు ఎక్కువై పరుగుతీస్తుంది. అంటేనా.... కాదు. అంతా మనలో... మనసులో అనుకోడంలో వుంది!

భర్త ఫోటో నేపు చూస్తూ.... జారిన పమిటను సర్దుకోలేక.... అలాగే... వుండిపోయింది

* * *

"నళినికి పెళ్ళికాక పూర్వం. ఎవరితోనో పరిచయం వుంది. అంతేనా నీ అనుమానం. అయితే పెళ్ళయిన తర్వాత నళిని నీతో ఎలా వుండేది? నిన్ను ఎలా చూసేది? నిష్పక్షపాతంగా. నిష్కల్మషంగా-ఆలోచించి మరీ చెప్పరా?"

"నాకేం అనిపించలేదు... అదే బాధ. మనసులో ఎవర్నో పెట్టుకుని. ఏమి తెలీనట్టు నటించడమే నాకు తీరని బాధగా వుంది"

"ఈ ఉత్తరాలు నీకు దొరికేవరకూ... నీకేం అనుమానం లేదుగా?"

"లేదు"

"ఎందుచేత?"

"నళినిని అర్థం చేసుకున్నానని అనుకున్నాను గాబట్టి. ఆమె మాటలోని అమాయకత్వం. చేతల్లోని చిలిపితనం నన్ను ఆకర్షించాయి. నా నళిని నాది కాదనే భావం నాలో కలగలేదు" కంఠంలో మథనం తొణికింది.

వాసు అతని అమాయకత్వానికి నవ్వుకున్నాడు. పాయింటు లేదనుకున్నాడు.

భోజనానికి పిలుపు వచ్చింది. ఇద్దరూ మౌనంగా లేచారు. మౌనం చాలాసేపు నిలిచి వుంది. వాసు, రాజు మూడ్‌ను మార్చటానికి విఫలయత్నాలు చేశాడు.

డైనింగ్ హాల్లో మెర్క్యురీ వెలిగిపోతోంది ఇద్దరూ కూర్చున్నారు. భోజనం సాగుతోంది.

## గమనిక

సంక్రాంతి కథానికల పోటీలో కన్సొలేషన్ బహుమతులు (ఒక్కొక్కటి రు. 116/-) పొందిన ఆరు కథలు శ్రీ బాపు బొమ్మలతో వచ్చే వారం నుంచి (6-2-81) వరుసగా ప్రకటిస్తాము.

—ఎడిటర్

వాసు "మాధవీ" అని పిలిచాడు. ఆమె వచ్చింది.

రాజు ఆమెవైపు చూశాడు. అంతే... ఓ నిముషం అచేతనుడై పోయాడు. అతని చేతిలో ముద్ద అలాగే వుండిపోయింది. ఆలోచన క్షణం ఆగి-మళ్ళీ సుడి రేగింది.

మాధవి-కాలేజి- బి ఏ హిస్టరీ క్లాసు. కల్చరల్ వీక్స్, నాటకాలు, అన్నీ ఒక్కసారి గిర్రున తిరిగాయి అతని మెదడులో!

వాసు గమనిస్తూనే గమనించనట్లు నటించాడు.

"వురేయ్! రాజూ!"

"ఆఁ...."

"ఏమిటి? అలా చూస్తావేం? మాధవి. మాధవిని గుర్తు పట్టలేదా?"

ప్రశ్నలు వరసగా విసరబడ్డాయి

మాధవి చిర్నవ్వుతో రాజును పలకరింపుగా చూసింది.

"మాధవి వాసును చేసుకుందా? వాసు చెప్పలేదే!" వాసు పెళ్ళికి వేసినశుభలేఖను తను చూడలేకపోయాడు

"గుర్తు పట్టకేం...." అని మాత్రం అనగలిగాడు రాజు.

అర్థంలేని బిడియం అతన్ని యిబ్బందిలో యిరికిస్తోంది వాసుపై అసూయ. కోపం. ఉక్రోషం ఒక్కసారి పెల్లుబికి వచ్చాయి. వాసుతో మనసారా మాట్లాడలేకపోయాడు. రాజు ఆలోచను కాలేజీ జీవితంవేపుకు మళ్ళాయి.

మాధవితో తన పరిచయం, మాధవిని తను ఆరాధించడం, అందుకు వాసు సహాయపడటం, సలహా యివ్వడం- ఇవన్నీ తలచుకుంటూ, వాసు అడిగే ప్రశ్నలకు సరిగా సమాధానం యివ్వలేకపోయాడు రాజు.

వాసు ఆతిథ్యం, మనస్ఫూర్తిగా స్వీకరించలేకపోయాడు రాజు. ముళ్ళమీదున్నట్టుగా వుండి బయలుదేరాడు.

రాజును రైలెక్కించాడు వాసు. వీడ్కోలు చెప్పి ఆఫీసుకు వెళ్ళిపోయాడు.

మాధవికి తను వ్రాసిన ఉత్తరం ఒకటి వాసు ఆమెకు అందించాడానాడు. మాధవికి తానెన్నో ఉత్తరాలు వ్రాశాడు. వాసుకవన్నీ తెలుసు.

ఆకాశం నిర్మలంగా వుందిప్పుడు.

"ఉత్తరాలు రాసుకున్నంత మాత్రాన" రాజుకు అన్నరు వస్తోంది.

ఆకాశంలో అన్ని మబ్బులుండాలి ఏమైనట్టు?

రైలు ముందుకు పోడానికి వేడిగా కూస్తోంది. వేగాన్ని పుంజుకొంది.

ప్రశ్నోత్తరాలు కలుపుకున్నాయి.

●